TGTEL/25/A4111

# మంచితనం దినపత్రిక

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY

manchithanamjournalist.online

ఆదివారం, జూలై 26 2026, సంపుటి : 03 సంచిక : 11 - పేజీలు - 8 వెల : 5 రూ/..




## విద్యార్థులు, జెన్ జీ పోరాటానికి

# ప్రధాని మోదీ తలవంచారు

## విద్యార్థుల విజయాన్ని మా ఖాతాలో వేసుకోం



**హైదరాబాద్, జులై 25:** విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ని ఖండిస్తూ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు.విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు.విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ టవర్స్‌కు

# హెల్ప్‌లైన్ ప్రారంభం



**హైదరాబాద్:** క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహాల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తుదారులకు సమాచారం అందించనున్నారు.దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తూ, ఆధార్ కార్డు ఒక్కటే సరిపోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఇతర పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే, రూ.10 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఫ్లాట్ కేటాయించకపోతే అదే బ్యాంకు ఖాతాకు ఈ మొత్తం తిరిగి జమ చేయనున్నట్లు వెల్లడించారు.క్యూర్ పరిధిలో కనీసం 10 సంవత్సరాలు నివాసం ఉండాలని మంత్రి తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే క్యూర్ లేదా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇప్పటికే సొంత ఇల్లు లేదా స్థలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా- విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో

# ఇది తొలి అడుగు



కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ప్రధాన్ రాజీనామాతో దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన పోరాటాన్ని చూసి గర్విస్తున్నామని అన్నారు. వీధుల్లోకి వచ్చి పోరాడిన యువతకు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, మరో రెండు డిమాండ్ మిగిలే ఉన్నాయని రాహుల్ అన్నారు. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, నిరసనకారులపై జరిగిన లాఠీఛార్జ్‌పై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు సమయం అసన్నమైందని రాహుల్‌గాంధీ అన్నారు.“ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో కీలక ముందడుగు. ప్రజాస్వామ్యం, దేశ భవిష్యత్తు, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. కేంద్రం చేతిలో దాడులు, అణచివేతకు గురవుతున్న రైతులు, కార్మికులు, పేదలు- ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఇదొక సంకేతం. ఎదిరించి నిలబడటంలోనే ధైర్యం, విజ్ఞత ఉన్నాయి . భయపడకండి, ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదాం. ఇంకా రెండు డిమాండ్లు నెరవేర్చాల్సి ఉంది. మొదటిది : విద్యార్థుల వైపు వేలు లెవనెత్తి, వారిని కొట్టిన ప్రతి ఒక్కరినీ బాధ్యులను చేయాలి. రెండోది : కనీస గౌరవంతో విద్యార్థులకు ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.”

## విద్యార్థుల అన్ని డిమాండ్లకు

# కేంద్రం ఓకే



**న్యూ ఢిల్లీ :** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై శని వారం కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) మధ్య జరిగిన చర్చలు ఎట్టకేలకు సీజేపీ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విద్యార్థు లపై పెట్టిన కేసులను క్రమంగా ఎత్తివేస్తా మని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రకటిం చారు. ఢిల్లీ, మిగతా రాష్ట్రాల్లో నమోదైన కేసులు ఎత్తివేస్తామని, భవిష్యత్తులోనూ ఎవరినీ కేసులతో వేధించబోమని స్పష్టం చేశారు. అలాగే, బాధిత కుటుంబాలకు పరిహారంపై చర్చించామని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పరీక్షల నిర్వహణ విషయంలో సీజేపీతో చర్చిస్తామని వెల్లడించారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య జరిగిన మూడో విడత చర్చల్లో కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా పాల్గొన్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం సమావేశ వివరాలను సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు.

## సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



**న్యూ ఢిల్లీ :** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు.‘విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం’నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్రగత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధంతన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా రంగంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బలమైన దేశానికి బలమైన విద్యా వ్యవస్థ పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని చెప్పారు. నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిందని ప్రధాన్ తెలిపారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, పరీక్షను రద్దు చేయడం, తిరిగి పరీక్ష నిర్వహణకు తేదీ ప్రకటించడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.‘లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం’నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఢిల్లీ జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగాయి. విద్యార్థుల న్యాయం కోసం వివిధ సంఘాలు కూడా ఉద్యమించాయి.

## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల


# యాక్షన్ ప్లాన్ సిద్ధం



**హైదరాబాద్, జులై 25:** మిషన్ భగీరథపై మంత్రి సీతక్క (శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచా రం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బం దులురాకూడదనిమంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో మంత్రి


# తుమ్మల భేటీ.



**హైదరాబాద్:** తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు.డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

## దేశంలోని యువతకు ఇది

# ఒక గొప్ప విజయం



**హైదరాబాద్:** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో సీజేపీతోపాటు విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తలొగ్గుతూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్టు సీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పందించారు.తాజా సందర్భాన్ని దేశంలోని యువతకు ఇది ఒక గొప్ప విజయంగా హరీశ్ రావు అభివర్ణించారు.. సామాజిక దృక్పథంలో వస్తున్న మార్పు నిజంగానే కనిపిస్తోంది. విద్యార్థులందరికీ అభినందనలు.. అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.ఈ గొప్ప దేశంలోని విద్యార్థులు, యువత, ‘జెన్-జెడ్’ (+వఅ్గ) టీంకు అభినందనలు. ఈ విజయం మీదే. మీకు మా మద్దతును అందించినందుకు సంతోషంగా ఉంది.. అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది.

# టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్స్ కాలనీ డివిజన్





**మంచితనం జర్నలిస్ట్ మహేశ్వరం:**
టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్స్ కాలనీ డివిజన్ నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు ధనరాజ్ గౌడ్మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన నల్లెంకి ధనరాజ్ గౌడ్ గారు టీపీసీసీ మెంబర్, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి గారు నూతన డివిజన్ అధ్యక్షుడు ధనరాజ్ గౌడ్ గారిని శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి ముందుకు సాగాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి గారికి ధనరాజ్ గౌడ్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పురోగతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిక్కుళ్ల శివప్రసాద్, డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, యూత్ ప్రెసిడెంట్ యూనుస్, జనార్దన్ గౌడ్, రాజశేఖర్, షఫీ, ఆసిఫ్, అప్పారావు, మహిళా ప్రెసిడెంట్ అరుణ, సుశీల, రవళి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పోరాటంతోనే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా: మొర్రిరాజు యాదవ్



**హనుమకొండ,**
నిజాయితీగా, పట్టుదలతో పోరాడితే ఏదైనా సాధించవచ్చని, నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన అలుపెరగని పోరాటమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైందని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యువజన అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను అణిచివేయడానికి పోలీసులు లాఠీచార్జీలు, నిర్బంధ చర్యలు చేపట్టినా వెనక్కి తగ్గకుండా పోరాడటం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. చివరకు విద్యార్థుల పోరాటం విజయవంతమైందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రశ్నాపత్రాల లీకేజీలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో మనస్తాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించి, వారికి న్యాయం చేయాలని కోరారు. విద్యార్థులు ఎలాంటి సమస్య వచ్చినా ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా నిలబడి పోరాడాలని, పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని మొర్రిరాజు యాదవ్ పిలుపునిచ్చారు.

# రూ.27 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీవాసుల సన్మానం



**- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: కూన శ్రీశైలం గౌడ్**

**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:**
కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని దర్బారు మైసమ్మ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. దర్బారు మైసమ్మ కాలనీలో రూ. 27 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి విశేషంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీవాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరులో పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రజలు అనేక మౌలిక సదుపాయాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాజా బాయ్, దర్బారు మైసమ్మ కాలనీ వాసులు లక్ష్మణ్, దేవదాస్, ప్రదీప్, రాజు గౌడ్, పవన్, శంకర్, అంబయ్య, ప్రసాద్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, యువజన, ప్రజా పోరాటాల ఫలితమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా: గడ్డం నాగార్జున



**హైదరాబాద్, జూలై 25**
నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థి, యువజన, ప్రజా పోరాటాల విజయమని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లోనై మంత్రి రాజీనామా జరిగిందన్నారు. ఇది విద్యార్థి ఉద్యమం సాధించిన విజయమని పేర్కొన్నారు. పర్యావరణవేత్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమం, అభిజిత్ దీప్కే బృందం, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల పోరాటాలు ఈ ఉద్యమానికి బలాన్నిచ్చాయని ఆయన తెలిపారు. ప్రజా ఉద్యమాలు ప్రభుత్వ విధానాలపై ప్రభావం చూపగలవని ఈ పరిణామం మరోసారి నిరూపించిందన్నారు. అయితే మంత్రి రాజీనామాతోనే సమస్య పరిష్కారం కాదని గడ్డం నాగార్జున అన్నారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనలతో ప్రాణాలు కోల్పోయిన 21 మంది విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉద్యమాల సందర్భంగా విద్యార్థులు, యువతపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాల అణచివేతకు నల్లచట్టాలను వినియోగించకుండా వాటిని రద్దు చేయాలని, దేశ విద్యారంగ భవిష్యత్తు కోసం జరిగిన ఈ పోరాటానికి మద్దతుగా నిలిచిన ప్రజలకు, ప్రజాతంత్రవాదులకు, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఏఐఎఫ్‌డీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# యాచారం మండలంలో 59 బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం



**మంచితనం జర్నలిస్ట్ యాచారం :**
ప్రతి ఓటర్ ఓటు హక్కును కాపాడేందుకు బీఎల్ఏలు చిత్తశుద్ధితో పనిచేయాలి: అభిషేక్ రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డియాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీశైలం గారి ఆధ్వర్యంలో మండలంలోని 59 బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారి తనయులు అభిషేక్ రెడ్డి గారు, ఎస్ఐఆర్ కార్యక్రమ ఇన్‌చార్జ్ కృష్ణ చైతన్య రెడ్డి గారు హాజరై బూత్ లెవెల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని బీఎల్ఏలు కనీసం మూడుసార్లు సందర్శించి, ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు చిత్తశుద్ధితో పనిచేసి ప్రతి ఓటరును కలుసుకోవాలని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు భవిష్యత్తులో రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కావాలనే లక్ష్యంతో ప్రతి ఓటరును చేరుకోవాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యాల వెంకట్ రెడ్డి, నాయకులు బిల్లకంటి శేఖర్ రెడ్డి, సర్పంచులు అచ్చనమంగా జంగయ్య, కేశమోని రాజు, మస్కు అనిత శరణం, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్, మండల అధ్యక్షులు పాశం జయప్రకాష్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మీపతి గౌడ్, భారతమ్మ ఈశ్వర్, సూపర్వైజర్లు చీర శేఖర్, కోరే జగదీష్ రావు, నాయిని శ్రీకాంత్, వివిధ గ్రామాల అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కాంగ్రెస్: టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

**- విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు**





**మంచితనం జర్నలిస్ట్ మహేశ్వరం:**
విద్యకు న్యాయం, విద్యార్థులకు భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ మెంబర్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నరు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను నరసిస్తూ, ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నీట్, సీబీఎస్ఈ తదితర సమస్యలపై విద్యార్థులకు సంఘీభావంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ, సత్యాగ్రహం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, విద్యార్థుల భద్రతను నిర్ధారించే విధంగా సమగ్ర సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. "విద్యార్థుల స్వరం దేశ భవిష్యత్తు స్వరం. ఆ స్వరాన్ని అణచివేయడం కాదు.. ఆలకించడం ప్రజాస్వామ్య బాధ్యత" అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రారంభమైన పోరాటం న్యాయం గెలిచే వరకు ఆగదని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ అంశంపై మొదటి రోజు నుంచే కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల తరఫున పోరాడిందని, విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ స్వరం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ధనరాజ్ గౌడ్, ముప్పిడి లింగస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాటి రమేష్ నేత, జ్ఞానేశ్వర్ యాదవ్, అక్బర్, సుదర్శన్, రమేష్ గౌడ్, జగన్నాథం, నబీతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే:

**హైదరాబాద్, జూలై 25:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల



ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగు తుందని ఆయన స్పష్టం చేశారు. ఇది విద్యార్థులు సాధించిన విజయం: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో బీజేపీ పతనం ప్రారంభమైంది: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హైదరాబాద్: కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను

## నా టికెట్ రాజ్‌గోపాల్ ఇవ్వలేదు'.. ఎమ్మెల్యే మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 25:** తుంగతుర్తిలో తప్పుడు వ్యక్తిని తీసుకొచ్చి టికెట్ ఇప్పించానంటూ మునుగోడు ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి చేసి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మందుల సామెల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌గోపాల్.. పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చారని.. ఆయన కంటే ముం దు తానే కాంగ్రెస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. కాం గ్రెస్ పార్టీలో టికెట్ ఇచ్చేది అధిష్ఠానం మాత్రమే అని చెప్పుకొచ్చారు. 'నాకు రెడ్లు ఓటేశారు, రాజ్‌గోపాల్ రెడ్డికి మాదిగలు ఓటేశారు. రెడ్లు, దళితులతోనే రాజ్యం నడవదు. నాకు టిక్కెట్ ఇచ్చింది ఏఐసీసీ. రాజగోపాల్ రెడ్డి కాదు. నా నియోజకవర్గానికి వచ్చి రోడ్డును పరిశీలించిని కోమటిరెడ్డి.. నాతో ఒక్క మాట కూడా చెప్పలేదు. మునుగోడులో నా క్యాడర్ కూడా ఉంది. మునుగోడులో రాజ్‌గోపాల్‌ను గెలిపి ంచినందుకు నా క్యాడర్ బాధపడుతోంది' సామెల్ వ్యాఖ్యానించారు.

## ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**సికింద్రాబాద్ :** ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాలజాతరకు అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఆగస్టు 2 న సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర నిర్వహణ, ఏర్పాట్లపై ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ పరిసరాలలో అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మవారి దర్శనం కోసం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారని చెప్పారు. ప్రశాంత వాతావర ణంలో జాతర నిర్వహణలో పోలీసులపాత్ర ప్రధానమైందని అన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని, అత్యాధునిక పరిజ్ఞానం కలిగిన సీసీ



కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర జరిగే ఆగస్టు 2 న, ఫలహారం బండ్ల ఊరేగింపు జరిగే 3వ తేదీ సాయంత్రం పూర్తయ్యే వరకు ట్రాఫిక్ డైవర్షన్ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సరైన వర్షాలు కురవడం లేదన్నారు. అమ్మవారి దీవెనలతో విస్తారంగా వర్షాలు కురవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వివిధ శాఖల అధికారులు, డెక్కన్ మానవ సేవా సమితి, ఆర్య సమాజ్ సభ్యులు, ఆలయ కమిటీ మాజీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ టాపిక్ డైవర్షన్ కోసమే కేటీఆర్‌ను టార్గెట్ చేసిన బండి సంజయ్, రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీట్ స్కాంపై యువతకు మద్దతుగా నిరసన చేస్తే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కలిసి ఆయనను టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ ఇష్యూ జరుగుతుంటే బండి సంజయ్, రేవంత్ రెడ్డి టాపిక్‌ను కేటీఆర్ మీదకు డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్న యువతను బీజేపీ వాళ్లు తీవ్రవాదులు, విదేశీ ఫండింగ్ వస్తుందని అంటున్నారు. ఒక తండ్రిగా కేటీఆర్ ఆ యువతకు మద్దతుగా నిలిచారు.. ఆయన చేసిన తప్పేంటి..? అని ప్రశ్నించారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ బండి సంజయ్, రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లు పెట్టి తలతోక లేకుండా ఆరోపణలు చేస్తున్నారు. ఎవరు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించినా కేటీఆర్ పేరు తీసి ఆయనపై ఆరోపణలు చేస్తున్నారు. నీట్ ఉద్యమం జరుగుతుంటే దాన్ని డైవర్ట్ చేయడానికి బండి సంజయ్, రేవంత్ రెడ్డి కలిసి కేటీఆర్‌ని టార్గెట్ చేశారని మన్నె క్రిశాంక్ విమర్శించారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డి మంచి మిత్రులు..



బండి సంజయ్ కొడుకును పోక్సో కేసులో వెంటనే పట్టుకోకుండా రేవంత్ రెడ్డి 9 రోజులు ప్రొటెక్షన్ ఇచ్చాడు.. ఇప్పుడు బెయిల్ కూడా వచ్చిందని మన్నె క్రిశాంక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నీట్ పేపర్ లీక్ నిరసనలు కాకుండా కేటీఆర్‌ను బద్నాం చేయాలని బండి సంజయ్, రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారు. గత ప్రభుత్వంలో గ్రూప్-1 పేపర్ లీక్ అయితే ఆ ప్రభుత్వమే గుర్తించి, లీక్ చేసిన వారిని పట్టుకొని కేసు ఫైల్ చేసి జైలుకు పంపింది..కానీ సంబంధం లేకపోయినా 7 సంవత్సరాల నుంచి ఒకటే అబద్ధాన్ని రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి నిస్సిగ్గుగా చెబుతున్నారని మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గ్లోబరీనా కేటీఆర్ బినామీకి చెందిందని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జేఎన్టీయూ కాకినాడనే గ్లోబరీనా సంస్థకు కాంట్రాక్టులు ఇచ్చింది. కేటీఆర్ బినామీ సంస్థ అయితే గ్లోబరీనా సంస్థకు కాంట్రాక్టులు ఎందుకు ఇచ్చారు..? అని మన్నె క్రిశాంక్ అడిగారు. 2012లో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ సమ్మిట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఆ కార్యక్రమానికి గ్లోబరీనా సంస్థనే స్పాన్సర్ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నుండే గ్లోబరీనాతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధాలు ఉన్నాయి. బీజేపీ మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ గ్లోబరీనా సంస్థకు గతంలో అవార్డు కూడా ఇచ్చారు. ఈ సంస్థ ద్వారా దేశంలో ఎన్నో కాంట్రాక్టులు చేస్తున్నారన్నారు.

## సర్కారు బడులపై పెరుగుతున్న నమ్మకం.. లక్షకు పైగా ప్రైవేట్ విద్యార్థుల చేరిక, ఫీజుల భారం నుంచి విముక్తి

**హైదరాబాద్,**సర్కారు బడులపై తల్లిదండ్రుల నమ్మకం క్రమంగా బలపడుతోంది. ప్రైవేట్ స్కూళ్లపై ఉన్న భ్రమలను వీడుతున్న సామాన్య, మధ్యతరగతి వర్గాలు ప్రభుత్వ చదువుల వైపు అడుగులు వేస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ స్కూళ్ల నుంచి ఏకంగా లక్ష మందికి పైగా విద్యార్థులు సర్కారు బడుల్లో చేరడం గమనార్హం. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల భారం విపరీతంగా పెరగడంతోపాటు, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు మెరుగుపడడం, ఇంగ్లీష్ మీడియం బోధన, ఏఐ, డిజిటల్ పాఠాలు అందుబాటులోకి రావడం, టీచర్ల బోధన పట్ల విశ్వాసం పెరగడమే ఈ సానుకూల మార్పునకు ప్రధాన కారణమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలతో ప్రభుత్వ స్కూళ్లలో తమ పిల్లలను చేర్పించేందుకు పేరెంట్స్ ఆసక్తి చూపుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు స్కూళ్ల నుంచి సర్కారు బడులకు మారిన విద్యార్థుల సంఖ్య శుక్రవారం నాటికి 1,00,174కి చేరుకుంది. అంటే సరిగ్గా లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్ల వైపు మళ్లారు. దీనికి భిన్నంగా



ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేటుకు వెళ్లిన విద్యార్థులు కేవలం 10,490 మంది మాత్రమే ఉండడం విశేషం. ప్రైవేట్ నుంచి సర్కారుకు వచ్చే వారి సంఖ్యతో పోలిస్తే.. బయటకు వెళ్లే వారు కేవలం 10 శాతమే ఉండటం ప్రభుత్వ బడులపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిలువెత్తు నిదర్శనమని అధికారులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే.. ప్రైవేట్ స్కూళ్ల నుంచి సర్కారు బడుల్లో చేరుతున్న వారిలో నిజామాబాద్ జిల్లా ముందు వరుసలో నిలిచింది. ఇక్కడ అత్యధికంగా 8,461 మంది విద్యార్థులు ప్రైవేటును వదిలి ప్రభుత్వ స్కూళ్లలో చేరగా, ఆ తర్వాతి స్థానాల్లో జగిత్యాల 6,010 మంది, రంగారెడ్డి 5,524, కామారెడ్డి 5,284, నల్గొండ 4,919 జిల్లాలు ఉన్నాయి. రాష్ట్ర రాజధాని ప్రాంతాలైన హైదరాబాద్ 2,527, మేడ్చల్ మల్కాజిగిరి 3,538 జిల్లాల్లో కూడా గణనీయమైన మార్పు కనిపించింది. అత్యల్పంగా ములుగు జిల్లాలో 566 మంది మాత్రమే సర్కారు బడిబాట పట్టారు. మరోపక్క సర్కారు నుంచి ప్రైవేటు బడుల్లో చేరిన వారిలో ఖమ్మం జిల్లా 868 మంది టాప్‌లో ఉంది. ట్యూషన్‌లో గొడవ.. క్రికెట్ బ్యాట్లతో విద్యార్థినిలపై దాడిప్రైవేటు బడుల్లో ఆకాశాన్నంటుతున్న ఫీజులు, డొనేషన్ల భారం మధ్యతరగతి, పేద వర్గాలకు శాపంగా మారాయి. అదే సమయంలో ప్రభుత్వ బడుల్లో పెరుగుతున్న మౌలిక వసతులు, ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌తో పాటు మధ్యాహ్న భోజనంలాంటి సౌకర్యాలు తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. వీటితో పాటు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, వెల్‌కమ్ కిట్, ఏఐ, డిజిటల్ పాఠాలు పేరెంట్స్ ఆలోచనలను పూర్తిగా ప్రైవేటు నుంచి సర్కారు వైపు మళ్లించాయి. సర్కారు బడుల్లో చదివితేనే పిల్లల విద్యా ఫౌండేషన్ బలంగా ఉంటుందనే అభిప్రాయం బలపడుతోందని ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే రాబోయే సంవత్సరాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు పటిష్టమవుతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు.

## నిట్‌కు ఎదురుగా అకడమిక్ బ్లాక్

**హనుమకొండ:** ప్రతి ష్ఠాత్మకమైన వరంగల్ నిట్ విద్యార్థుల అవసరా లకు అనుగుణంగా సౌకర్యాలను క్రమంగా విస్తరిస్తోంది. నిట్ ఔన్నత్యం ప్రతిబింబించేలా ప్రవేశ ముఖ ద్వారాన్ని నిర్మిస్తున్నది తెలిసిందే. దీనితో పాటు మరి కొన్ని నిర్మాణాలను కూడా త్వరలో చేపట్టబోతున్నది. వీటికి కేంద్రం నుంచి అనుమ తి కూడా లభించినట్టు తెలిసింది. ఇందులో ఒకటి అకడమిక్ బ్లాక్ కాగా, రెండోది రీసెర్చ్ ప్రాజెక్టు సెంటర్. నిట్ ప్రవేశ ముఖ ద్వారాన్ని రూ. 3కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. సెంట్రల్ పబ్లిక్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో హైదరాబా ద్‌కు చెందిన ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ పనిని చేపట్టింది. ఆరు నెలల్లో దీనిని పూర్తి చేస్తారు. ఈ ముఖ ద్వారాన్ని హనుమకొండకు చెందిన వాయిడ్ అర్కిటెక్ట్స్ సంస్థ ప్రతినిధి రాజేశ్ డిజైన్ చేశారు. నిట్ ఉన్నతాధికారులు, సీపీడబ్ల్యు ఇంజనీర్లతో పలు సార్లు సమావేశమై దీనిని సుదీర్ఘంగా చర్చించిన తర్వాత డిజైన్‌కు తుదిరూపం ఇచ్చారు. వరంగల్ నిట్ దేశంలో అత్యున్నత సాంకేతిక కళాశాలల్లో ఒకటి. కళాశాల ఔన్నత్యం ప్రతిబిం బించేలా, భవిష్యత్తులో కళాశాల విస్తరణతో పెరిగే అవసరాలు,



విలువలు, విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని ఒక అద్వితీయమైన శాశ్వత కట్టడంగా దీన్ని నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం ప్రవేశ ద్వారంగా ఉన్న కాకతీయ కళాతోరణం మధ్యలో 8అడుగుల ఎత్తైన ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తారు. కళాతోరణానికి ఇరువైపుల రెండు భారీ గేట్లతోపాటు ఇరువైపులా సెక్యూరిటీ రూమ్‌లు, టాయిలెట్లు నిర్మిస్తారు. కళాశాలలో ప్రస్తుతం పార్కింగ్ సౌకర్యం లేదు. ఈలోటు తీర్చడానికి కళాశాల లోపల కలాం గెస్ట్‌హౌస్‌కు ఎదురుగా ఎడమవైపు పార్కింగ్ కోసం ప్రత్యేకంగా విశాలమైన షెడ్డును నిర్మిస్తారు.

## తెలంగాణకు రెయిన్ అలర్ట్.


**హైదరాబాద్ :**తెలంగాణలో చాలా రోజుల తర్వాత వర్షాకాలం ఫీల్ కలుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గత రెండ్రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఆసిఫాబాద్, జగిత్యాల జిల్లాల్లో రాత్రి వేళల్లో కుండపోత వర్షం కురిసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదు కానంతగా వర్షపాతం నమోదు కావడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో అత్యధికంగా 124 మి.మీ, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 109.5 మి.మీ వర్షపాతం రికార్డైంది. కాగా, రానున్న 24 గంటలు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజంతా ముసురు పడే అవకాశాలు



కనిపిస్తున్నాయన్నారు. రాబోయే మూడు గంటల్లో సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి , ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే మెదక్, సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తేలికపాటి మెదక్, సిద్దిపేట, జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు పడవచ్చునని అంచనా వేస్తున్నారు.

## తెలంగాణపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం.. పెరగనున్న ఉష్ణోగ్రతలు, రానున్న తాగునీటి కష్టాలు

**హైదరాబాద్ :**ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై ఎక్కువగా ఉండనుందని, ఇప్పటికే నెలకొన్న లోటు వర్ష పాతం దీనికి అద్దం పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వర్షాకాలమే కాకుండా మరికొన్ని నెలలపాటు దీని ప్రభావం కొనసాగనుందని అంటున్నారు. ఈ మేరకు ఇన్‌కాయిస్, ఐఎండీ-పుణె సంస్థలు ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన నివేదికల్లో పలు కీలక వివరాలను వెల్లడించాయి. సెప్టెంబరుతో వానాకాలం ముగిసినప్పటికీ వచ్చే ఏడాది మార్చి నెల వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ఇన్‌కాయిస్ స్పష్టం చేసింది. తాజా అంచనాల ప్రకారం అక్టోబరు, డిసెంబరు మాసాల్లో ఇది మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఎల్‌నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా



నమోదుకానున్నాయని చెప్పారు. ఫలితంగా విద్యుత్ వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉందన్నారు. మరోవైపు సాగు, తాగునీటి లోటు ఏర్పడి పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. ఇది రైతులను ఆర్థికంగా నష్టపరిచే ప్రమాదం ఉండగా.. రైతు కూలీల ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముప్పును ముందస్తుగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా సూక్ష్మసేద్యం ద్వారా నీటిని పొదుపు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం 2026-27 సంవత్సరంలో 2,38,750 ఎకరాల భూమిలో బిందుసేద్యం ఏర్పాటు చేసేందుకు రూ. 498 కోట్లను వెచ్చించేలా సమగ్ర ప్రణాళికను రూపొందించింది. ఉద్యానశాఖ ద్వారా ఇప్పటికే ఆర్థికశాఖకు నిధుల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించారు. ఈ రాయితీ పథకం కింద ఆయిల్‌పామ్, కూరగాయలు, మిర్చి, మక్కలు, కంది, పసుపు, సుగంధ ద్రవ్యాలు, ఉద్యాన, గులాబీ, మల్బరీ, మల్లె తోటల సాగుకు బిందు, తుంపర సేద్య పరికరాలను అందజేస్తారు. ఈ రాయితీలు వర్గాల వారీగా వర్తింపజేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం మేర రాయితీని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. నేడు పలు జిల్లాల్లో వర్షాలు. ఇదిలా ఉండగా నేడు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వర్షాలు కురుస్తాయని చెప్పారు. మిగిలిన జిల్లాల్లో పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించారు.

ఆదివారం, జూలై 26 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక




# సింహపురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను ప్రారంభించిన మంత్రి



**అమరావతి, జులై 25:** రవాణా రంగంలో ‘హావీ వ-దీబం ‘వావఘు’ తో నూతన శకం మొదలైంది. (శనివారం) విశాఖలోని సింహ పురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. హావీ వ-దీబం ‘వావఘు’ పథకం కింద ఏర్పాటవుతున్న సింహపురి ఈ-బస్సు డిపోను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విశాఖకు కేటాయించిన 100 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ఆధునిక పవర్ రూమ్ సిద్ధమైందని మంత్రి తెలిపారు. పవర్ రూమ్‌తో పాటు సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ తదితర మౌలిక సదుపాయాలు వేగంగా పూర్తికానున్నాయన్నారు.మరో రెండు నుంచి మూడు నెలల్లో ఈ-బస్లు అందుబాటులోకి వస్తాయని మంత్రి వెల్లడించారు. ఈ-బస్సుల రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికి తొలి దశలో 750 ఈ-బస్సులు రాగా.. అందులో విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రస్తుత బస్సులతో పాటు ఈ-బస్సుల రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కొత్త ఈ-బస్సులతో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని వెల్లడించారు. పర్యావరణహిత, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేయడం జరగదని... అపోహలకు తావులేదని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలి.



**అమరావతి, జులై 25:** రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. (శనివారం) గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సీలేరు జలాలను గోదావరి డెల్టా ఖరీఫ్ అవసరాల కోసం వినియోగిస్తున్నామని ఈ సందర్భంగా నిమ్మల తెలిపారు. పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా వచ్చే నీటిని తాగునీటి అవసరాలకు, ఆరుతడి పంటలకే వినియోగించాలని సూచించారు.పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా తూర్పుగోదావరి, కాకినాడ, విశాఖ జిల్లాల్లో సుమారు 55 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉందని మంత్రి తెలిపారు. గోదావరి డెల్టా ఆయకట్టు రైతులు సాగు కొనసాగించేందుకు, అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. డెల్టాలో మెరక ప్రాంత రైతులు ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించి ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోదావరి సెంట్రల్, ఈస్టర్న్, వెస్టర్న్ డెల్టాల ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఖరీఫ్ పంట పూర్తయ్యే వరకు ఓఅండ్ఎం పనులను కొనసాగిస్తూ.. రైతులు, సాగునీటి సంఘాల సహకారంతో ఆయకట్టుకు సాగునీటిని అందించాలన్నారు. పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా వచ్చే నీటిని దుర్వినియోగం కాకుండా, కృష్ణా డెల్టాకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లోని 10 జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ మీటింగ్‌లు నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో క్లిష్ట సమయంలో ఇరిగేషన్ శాఖలో పై స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు అందరూ అందుబాటులో ఉండేలా సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

కృష్ణా డెల్టా పరిధిలో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు నీళ్లు నిండకుండా, వరిసాగు చేస్తే భవిష్యత్తులో పంట మొత్తం నష్టపోతుందని నిమ్మల తెలిపారు. పట్టిసీమ నుంచి వచ్చే నీటిని కేవలం తాగు నీటి అవసరాలకు, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలన్నారు. నాగార్జున సాగర్‌కు ఈ సీజన్‌లో నీళ్లు రాకపోతే 2027 జూన్ వరకు పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగు నీటికే భద్రపరచుకోవాలని అధికారులకు మంత్రి నిమ్మల రామానాయుడు సూచనలు చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

# జనసేన నుంచి వచ్చిన నేతకు టీడీపీ పదవి.




2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి కూటమిగా పోటీచేశాయి.. ఎన్నికల్లో జనసేన, బీజేపీలు పోటీచేసిన నియోజకవర్గాల్లో గతంలో టీడీపీకి ఇంఛార్జ్‌లు ఉండగా.. ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. గత రెండేళ్లుగా కొన్ని నియోజ కవర్గాలకు ఇంఛార్జ్‌లు లేకుండా పోయా రు.. నడిపించే నాయకుడు లేకపో వడంతో పార్టీ కేడర్ కూడా గందరగోళంలో ఉన్నారు. ఇటీవల పలు నియోజకవర్గాల నేతలు చంద్రబాబును కలిసి ఇంఛార్జ్‌లను నియమించాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు.. ఒక్కొక్కటిగా టీడీపీ ఇంఛార్జ్‌లను ప్రకటిస్తున్నారు. ఇటీవల తిరుపతి టీడీపీ ఇంఛార్జ్‌గా జేబీ శ్రీనివాస్‌ను నియమించగా.. తాజాగా మరో రెండు నియోజకవర్గాలకు టీడీపీ అధిష్టానం ఇంఛార్జ్‌లను ప్రకటించారు.అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావును నియమించారు. ఇవాళ చంద్రబాబును విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కలిశారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇంఛార్జ్ బాధ్యతలు ఇస్తున్నామని.. అవనిగడ్డలో సీనియర్ నేత, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి పనిచేయాలని చంద్రబాబు శ్రీనివాసరావుకు సూచించారు. విక్కుర్తి శ్రీనివాసరావు పారిశ్రామికవేత్తకాగా.. గత ఎన్నికల్లో అవనిగడ్డ పార్టీ నుంచి జనసేన పార్టీ తరపున టికెట్ ఆశించారు. కానీ ఎన్నికలకు ముందు పరిణామాలు మారడంతో.. టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్న మండలి బుద్ధ ప్రసాద్ అనూహ్యంగా జనసేన పార్టీలో చేరారు.. ఆయన అవనిగడ్డ నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2024 ఎన్నికల తర్వాత అవనిగడ్డ నియోజకవర్గంలో టీడీపీకి ఇంఛార్జ్ లేకుండా పోయారు. కొంతకాలంగా నియోజకవర్గంలో కేడర్ ఇంఛార్జ్‌ను నియమించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో విక్కుర్తి శ్రీనివాసరావు కూడా టీడీపీకి దగ్గరయ్యారు.. కూటమి నేతగా నియోజకవర్గంలో కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అందుకే అవనిగడ్డ టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల్ని విక్కుర్తికి అప్పగించారు. గతంలో జనసేన పార్టీ కోసం పనిచేసిన శ్రీనివాసరావుకు ఆసక్తికరంగా టీడీపీ ఇంఛార్జ్ పదవి దక్కడం చర్చనీయాంశమైంది. టీడీపీ నుంచి వెళ్లి జనసేనలో చేరి ఎమ్మెల్యే అయిన మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి కూటమిగా పనిచేయాల్సి వస్తోంది.అడవి ఏనుగుల కోసం కుంకీలను రంగంలోకి దింపిన డిప్యూటీ సీఎంమరోవైపు విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి కూడా టీడీపీ అధిష్టానం ఇంఛార్జ్‌ను నియమించింది. మాజీ ఎమ్మెల్యే బుద్దా వెంకన్నకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. బుద్ధా వెంకన్న 2019, 2024 ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టికెట్ ఆశించారు.. కానీ రెండుసార్లు ఛాన్స్ దక్కలేదు. 2024 ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీచేసిన సుజనా చౌదరి విజయం సాధించారు. గత రెండేళ్లుగా అక్కడ టీడీపీకి ఇంఛార్జ్ లేకపోవడంతో పార్టీ అధిష్టానం తాజాగా బుద్దా వెంకన్నకు ఆ బాధ్యతలు అప్పగించింది. మొత్తం మీద ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించి రెండు నియోజకవర్గాలకు టీడీపీ కొత్త ఇంఛార్జ్‌లను నియమించింది.

# 2024 ఖరీఫ్ పంటల బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



**అమరావతి, జులై 25:** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంత్రి అచ్చెన్నాయుడు జరిపిన సంప్రదింపులు ఫలించాయి. 2024 ఖరీఫ్ పంటల బీమా పెండింగ్ బకాయిల విడుదలకు మార్గం సుగమమైంది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న 2024 - ఖరీఫ్ పంటల బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్ బీమా నగదు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపట్టాయి.గత ప్రభుత్వ వైఫల్యాలతో వ్యవసాయ శాఖలో పేరుకుపోయిన సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రైతుల పక్షాన స్పందించి బీమా బకాయిల విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీలో మొత్తం ఓటర్లు 4.16 కోట్లు: సీఈవో వివేక్ యాదవ్



**అమరావతి, జులై 25:** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 4,16,27,694గా నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓటర్ల వివరాలను ఆయన అధికారికంగా ప్రకటించారు. అత్యధికంగా 44,89,488 మంది ఓటర్లకు సరైన అడ్రస్ లేదని సీఈఓ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,22,174 మంది ఓటర్లు మరణించినట్లు వెల్లడించారు. అలాగే, 14,43,886 మంది ఓటర్లు మరోచోటుకు బదిలీ అయ్యారని, ఇతర ప్రాంతాల్లో కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య 7,37,216 గా ఉందన్నారు.ఆచూకీ లభించని ఓటర్ల సంఖ్య 7,77,885 గా తేలిందన్నారు. అలాగే ఇతర కేటగిరీల కింద మరో 8,327 మంది ఓటర్లు ఉన్నారని వివేక్ యాదవ్ వివరించారు. అర్హులైన వారు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశాని కల్పిస్తోందన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు సరైన డాక్యుమెంట్లను చూపించి, మరలా ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నట్లు వివేక్ యాదవ్ ప్రకటించారు.

# పీఎం ఈ-బస్ సేవ పథకంతో నూతన శకం - విశాఖకు త్వరలో 100 ఈ-బస్సులు




**విశాఖ:** సింహపురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి ప్రారంభించారు. రవాణా రంగంలో పీఎం ఈ-బస్ సేవ పథకంతో నూతన శకం మొదలవుతోందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలు నడుపుతున్నామన్నారు. విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు పేర్కొన్నారు.విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు వంటి నగరాలకు ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని వెల్లడించారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద ఏర్పాటవుతున్న సింహపురి ఈ-బస్సు డిపోను పరిశీలించారు. విశాఖకు కేటాయించిన 100 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ఆధునిక పవర్ రూమ్ సిద్ధం చేసినట్లు తెలిపారు. పవర్ రూమ్‌తో పాటు సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ తదితర మౌలిక సదుపాయాలు వేగంగా పూర్తిచేశారు. మరో రెండు నుంచి మూడు నెలల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయని మంత్రి వెల్లడించారు.విశాఖకు 100 బస్సులు: ఈ-బస్సులు రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మరో 2 నుంచి 3 నెలల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయని, రాష్ట్రానికి తొలి దశలో 750 ఈ-బస్సులు వస్తుండగా అందులో విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు మంత్రి మండిపల్లి వెల్లడించారు. ఆర్టీసీని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరంచేయదని, ఎటువంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. ప్రస్తుత బస్సులతోపాటు కొత్త ఈ-బస్సులతో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి తెలిపారు. పర్యావరణహిత, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. విజయగీత, విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి బి. అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు, ఆర్టీసీ ఇంజినీర్లు, డిపో మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, వివిధ ఆర్టీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలిఏకాదశి - దైవదర్శనం: మరోవైపు నేడు తొలిఏకాదశి సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మంత్రికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలోని ప్రవేశించిన మండిపల్లి ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అంతరాలయంలో అప్పన్నను దర్శించుకుని మట్నక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు మంత్రికి వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అమ్మవారిని గత పది రోజుల్లోనే దర్శించుకున్న భక్తులు సుమారు 2.5 నుంచి 3 లక్షల మంది



**విజయవాడ:** ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మకు ఆషాఢ మాసం సందర్భంగా సమర్పిస్తున్న సారె ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇవాళ ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో వీకే శీనానాయక్ దంపతులు, బోర్డు సభ్యులు కుటుంబ సమేతంగా పాలకమండలి తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయాలతో సారె సమర్పించేందుకు వచ్చిన బోర్డు సభ్యులకు ఆహ్వానం పలికిన దేవస్థానం అధికారులు - సారె ఇచ్చిన తర్వాత వారికి వేదాశీర్వచనం అందించారు.అత్యంత వైభవంగా బంగారు బోనం: గత పది రోజుల్లోనే సుమారు 2.5 నుంచి 3 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో వన్ వే విధానం, వృద్ధుల కోసం లిఫ్ట్ సౌకర్యం, తాగునీరు, అన్నప్రసాదం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టారు. వచ్చే నెలలో నూతన లడ్డూ ప్రసాద భవనం, అన్నప్రసాద భవనం, లడ్డూ పోటును ప్రారంభించనున్నట్లు ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ గాంధీ పేర్కొన్నారు. రేపు తెలంగాణలోని తొమ్మిది ప్రధాన ఆలయాలకు చెందిన ప్రతినిధులు అమ్మవారికి అత్యంత వైభవంగా ‘బంగారు బోనం’ సారెను సమర్పించనున్నారు. ఉదయం 9 గంటలకు జమ్మిదొడ్డి నుంచి ఈ ఉత్సవం ప్రారంభం కానుందని తెలిపారు.ఇంద్రకీలాద్రిపై అత్యంత వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు - సారె సమర్పించిన ఛైర్మన్, ఈవో విజయవాడ కనకదుర్గమ్మకు ఆషాఢ మాసం సందర్భంగా ఈరోజు మేము, ఈవో వీకే శీనానాయక్ దంపతులు, బోర్డు సభ్యులు, అర్చకులు, సిబ్బంది తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశాం. ఈ దేవాలయంలో అభివృద్ధి పనులు జరగాలని దానికి ప్రభుత్వం సహకరించాలని కోరుకుంటున్నాం. వచ్చే నెలలో నూతన లడ్డూ ప్రసాద భవనం, అన్నప్రసాద భవనం, లడ్డూ పోటును ప్రారంభించనున్నాం.

# ఏపీ హోంమంత్రి అనిత ఎక్స్ అకౌంట్ హ్యాక్.




**అమరావతి, జులై 25:**ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్ అయ్యింది. శుక్రవారం నాడు ఆమె ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు.. అన్ని ట్వీట్లను తొలగించారు. డీపీ కూడా కనిపించడం లేదు. పేరుతో క్రిప్టో కరెన్సీని ప్రమోట్ చేస్తూ హోంమంత్రి అకౌంట్‌లో ఒక స్పామ్ లింక్‌ను ట్వీట్ చేశారు. ఎర్లీ కాంట్రిబ్యూటర్ రివార్డ్స్ అనే పేర్కొనడం గమనార్హం. శుక్రవారం మధ్యాహ్నం ఇది గమనించిన హోంమంత్రి అనిత కార్యాలయ సిబ్బంది అనకాపల్లి జిల్లా నకకపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ట్విట్టర్ అకౌంట్ హ్యాక్‌పై వంగలపూడి అనిత.. సైబర్ క్రైం ఐజీ రవికృష్ణతో మాట్లాడారు. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఎక్స్ అకౌంట్ హ్యాక్ చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. హ్యాకింగ్‌పై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.


మంచితనం దినపత్రిక
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111
ఆదివారం, జూలై 26 2026


# ‘ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పష్టత ఇవ్వాల్సిందే’



**ఢిల్లీ,** నీట్ పేపర్ లీక్‌కు భాద్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వెనక్కి తగ్గట్లేదు. ధర్మేంద్ర రాజీనామా విషయంలో చర్చించేది ఏమీ లేదని సీజేపీ స్పష్టం చేసింది. ఒకవేళ ధర్మేంద్ర రాజీనామా విషయంలో ప్రభుత్వం కుదరదంటే తదుపరి చర్చలకు తావులేదని పేర్కొంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది. లేదంటే తాము కఠిన వైఖరిని అవలంబించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు సీజేపీ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మీడియాతో వ్యాఖ్యానించారు.“కేంద్రంతో రెండో రోజు సమావేశం శనివారం మధ్యాహ్నం 3.30- 4 గంటల మధ్య జరగనుంది. అయితే దానికి వేదిక ఇంకా ఖరారు కాలేదు. చర్చలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిన రెండు డిమాండ్లపై మాకు కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ కావాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాకు స్పష్టత ఇవ్వాలి. ప్రధాన్ రాజీనామాను కోరుతారా? లేదా? అనే విషయాన్ని కేంద్రం మాకు తెలియజేయాలి. అలా చేయకపోతే మేము కఠిన వైఖరిని అవలంబించాల్సి ఉంటుంది. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో శుక్రవారం జరిపిన సమావేశం ఫలప్రదంగా సాగింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసిన తర్వాత సీజేపీ తన తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తుంది. “ --అశుతోశ్ రంకా, సీజేపీ అధికార ప్రతినిధి’మా ప్రధాన డిమాండ్ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే’నీట్ పేపర్ లీక్ వల్ల మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై పెట్టిన కేసులకు సంబంధించి నిన్న (శుక్రవారం) జరిగిన సమావేశంలో కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందని అశుతోశ్ రంకా వెల్లడించారు. ఈ అంశాలపై ఒక ప్రాథమిక అంగీకారం కుదిరిందన్నారు. “ఆ హామీలపై కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ ఈ రోజు (శనివారం) వస్తుందని భావిస్తున్నాం. అయితే మా ప్రధాన డిమాండ్ అయిన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ఎటువంటి కచ్చితమైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకోలేదు. ప్రధాన్ పదవి నుంచి తప్పుకోరని సంబంధిత వర్గాలు చెబుతున్నట్లు ప్రధాన మీడియా కథనాలు సూచిస్తున్నాయి. ఆయన రాజీనామా చేయకపోతే ప్రభుత్వం ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. అలా అయితే కేంద్రంతో చర్చలను కొనసాగించడంలో అర్థం లేదు. మేము మా తదుపరి కార్యాచరణకు ప్రణాళికలు వేసుకుంటాం. పేపర్ లీక్‌లు, ఆ తర్వాత జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలకు ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాల్సిందే.” అని అశుతోశ్ రంకా స్పష్టం చేశారుఅంతకంటే సిగ్గుచేటు విషయం మరొకటి లేదు : అశుతోశ్ రంకానిరాహార దీక్ష విరమించిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పలువురు విమర్శించడంపైనా అశుతోశ్ రంకా స్పందించారు. అంతకంటే సిగ్గుచేటైన విషయం మరొకటి ఉండదన్నారు. 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తు కోసం ఆయన ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. అలాగే వాంగ్‌చుక్ ప్రభుత్వంతో వ్యక్తిగత ఒప్పందం కుదుర్చుకున్నారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపైనా రంకా ఘాటుగా స్పందించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఏమనుకుంటోందో తమకు తెలియదని చెప్పారు. నిరసనల్లో పాల్గొన్నవారిపై చట్టపరమైన కేసులు ఉండకూడదని, నీట్ పరీక్ష పేపర్ లీక్ వల్ల మరణించినవారి కుటుంబాలకు పరిహారం అందాలని సోనమ్ ప్రభుత్వంతో చర్చలు జరిపారని గుర్తు చేశారు. అలాంటి సోనమ్‌ను ప్రశ్నించడం తగదని అన్నారు. పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తన అనారోగ్య పరిస్థితి నిరసనలను ఆపలేదని చెప్పారు. ఉద్యమం పట్ల తనకున్న నిబద్ధతను పునరుద్ఘాటించారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేసినవారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తతరం ప్రశ్నిస్తోంది.. సమాధానం ఇవ్వాల్సిందే




**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఢిల్లీలో జరిగిన ‘విశ్వ మాంగల్య సభ’ జాతీయ ప్రబోధన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యం గెలిచింది.



**న్యూఢిల్లీ:** విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వా మ్యం, విద్యార్థులు సాధించిన విజ యంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువ లకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు.కాగా, నిరంతర శాంతి యుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. ‘ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం’ అని అన్నారు.అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు హోరెత్తాయి.

# 26 రోజుల దీక్ష, 11 కిలోల బరువు తగ్గా- ఇంకా నా నిజాయితీని నిరూపించుకోవాలా?



**ఢిల్లీ:**నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, తన దీక్ష విరమణపై వస్తున్న విమర్శలకు ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వంతో తెరవెనుక ఒప్పందం చేసుకున్నానంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు తనను తీవ్రంగా కలిచివేశాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేస్తే, ఇప్పుడు తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో వాంగ్‌చుక్ భావోద్వేగంగా మాట్లాడారు. “26 రోజుల పాటు ఆహారం తీసుకోకుండా దిల్లీలోని మండుటెండల్లో దీక్ష చేశాను. ఈ క్రమంలో నేను 11 కిలోల బరువు కోల్పోయాను. కండరాల శక్తి తగ్గిపోయింది. శరీర అవయవాలు, మెదడు కూడా కోలుకోలేని స్థాయిలో దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ నేను ఎవరితో దీక్ష విరమించాను? ఎందుకు వారి చేతుల మీదుగానే విరమించాను? నేను ఏదైనా డీల్ చేసుకున్నానా? అనే విషయాలపై ఎవరికైనా సమాధానం చెప్పాలా?” అని ప్రశ్నించారు.‘దేశం సిగ్గుపడాలి’“ఒకవేళ నేను నిజంగానే బేరసారాలు చేయాలనుకుని ఉంటే 26 రోజుల పాటు ఆకలితో ఎందుకు ఉండాలి? ఏసీ గదిలో కూర్చుని మాట్లాడుకునే అవకాశం నాకు లేదా? దిల్లీ రోడ్లపై కూర్చుని ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఎందుకు నిరాహార దీక్ష చేయాలి?” అంటూ విమర్శకులపై మండిపడ్డారు. ఇలాంటి ఆరోపణలు చేసే వారి మనస్తత్వాన్ని చూసి దేశం సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. అయితే, తనపై విమ ర్శలు చేస్తున్న వారిని తాను వ్యక్తిగతంగా తప్పుపట్టడం లేదని వాంగ్‌చుక్ చెప్పారు. చాలా మందికి తాను ఎదుర్కొన్న పరిస్థితులు, తన కుటుంబం గత కొన్ని రోజులుగా ఎదుర్కొన్న ఒత్తిళ్లు తెలియవని పేర్కొన్నారు. అందుకే ఎవరినైనా నమ్మే ముందు వారు రాజకీయ విద్వేషంతో మాట్లాడుతున్నారా? లేక తటస్థంగా స్పందిస్తున్నారా? అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు.కాగా, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మద్దతుగా సోనమ్ వాంగ్‌చుక్ జూన్? నెల చివర్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. దేశంలోని పోటీ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమూల మార్పులు తేవాలని... తన్నెసుకురావాలని, పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శు క్రవారం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్ వాంగ్‌చుక్‌ను మెదాంతా ఆసుపత్రిలో కలిసి చర్చించారు. కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ ఇచ్చిన తర్వాతే ఆయన దీక్షను విరమించారు. మొదట మౌఖిక హామీలు వచ్చినప్పటికీ వాటితో సరిపెట్టకుండా అధికారిక పత్రం ఇవ్వాలని వాంగ్‌చుక్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. దీంతో దీక్ష విరమణ మరో రెండు రోజులు ఆలస్యమైనట్లు ఆయన వెల్లడించారు.మరోవైపు, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కేంద్రంతో చర్చలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే, సీజేపీ ఆందోళనల నేపథ్యంలో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్‌మంతర్ పరిసర ప్రాంతాల్లో నిరసనలు కొనసాగే అవకాశం ఉండటంతో సెంట్రల్ దిల్లీలోని 17 మెట్రో స్టేషన్లను శనివారం తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ప్రకటించింది. భద్రతా కారణాలతో వరుసగా నాలుగో రోజు మెట్రో స్టేషన్లను మూసివేయడం గమనార్హం.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు టైఫాయిడ్




**ఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు.ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ (×ఒ) చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి ఒదేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. వీడియోలో ఏముందంటే..?’అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని మీ అందరికీ తెలుసు. అందుకే రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలందరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. మీ వల్లే ఈ ఉద్యమం ఇంత విజయవంతమైంది. మీ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు మీ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది’ అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

# భారతీయులు ఉన్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి.. 28 మంది సురక్షితం

28 మంది భారతీయులు పనిచేస్తున్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ కలగలేదని, భారతీయులు సహా నౌకలోని సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మొజాంబిక్ దేశానికి చెందిన ఐఎంవో నెం.8818219 అనే దిశ పేరుగల నౌకపై దాడి జరిగిందని రాయబార కార్యాలయం తెలిపింది.ఈ ఘటనపై సంబంధిత అధికారులను సంప్రదిస్తున్నామని తెలిపింది. దాడి జరిగిన నౌకలో 28 మంది భారతీయ సిబ్బంది ఉన్నారని, వారంతా సురక్షితంగా ఉన్నారని వివరించింది. అధికారులను సంప్రదిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని రాయబార కార్యాలయం తెలిపింది. అయితే, ఈ దాడికి కారకులు ఎవరు, ఎలా దాడి జరిగింది అనే వివరాల్ని మాత్రం అధికారులు వెల్లడించలేదు. నౌకకు ఏమైనా నష్టం వాటిల్లిందా అనే విషయంలో కూడా స్పష్టత లేదు. రోజే కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ తరహా దాడుల్ని ఖండించారు. వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు.

# మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ సూత్రధారి.. బీహార్‌లో అరెస్ట్



**ముంబై:** మహారాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఈటీ) ప్రశ్నాపత్రం లీక్ కేసులో ప్రధాన సూత్రధారి కొన్ని నెలలుగా పరారీలో ఉన్నాడు. చాలా కాలం పోలీసుల కళ్లగప్పి తప్పించుకుంటున్నాడు. అతడు బీహార్‌లో ఉన్నట్లు తెలుసుకున్న మహారాష్ట్ర పోలీసులు అక్కడకు వెళ్లి అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ ప్రధాన సూత్రధారి బిజేంద్ర గుప్తా, ఈ కేసులో నిందితుడైన అతడి అనుచరుడ్ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ రిమాండ్‌పై మహారాష్ట్రకు తీసుకువచ్చి టెట్ పేపర్ లీక్ నెట్‌వర్క్, ఇలాంటి కేసుల్లో అతడి ప్రమేయాన్ని ప్రశ్నించనున్నారు. దేశవ్యాప్తంగా ఇతర పరీక్షా పత్రాల లీక్ సిండికేట్‌లతో బిజేంద్ర గుప్తాకు ఉన్న సంబంధాలను కూడా పోలీస్ అధికారులు పరిశీలిస్తున్నారు.కాగా, మహారాష్ట టెట్ పేపర్ లీక్ కేసులో బిజేంద్ర గుప్తా భార్యతో సహా 12 మంది నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. కొన్ని నెలలుగా పరారీలో ఉన్న బిజేంద్ర గుప్తా, అతడి అనుచరుడి అరెస్ట్‌తో ఈ సంఖ్య 14కు చేరింది. దేశవ్యాప్తంగా అనేక పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ కేసులతో బిజేంద్ర గుప్తాకు సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# విద్యార్థులకు మోదీ క్షమాపణలు చెప్పాలి- మూడు డిమాండ్ల విషయంలో రాజీ లేదు



**ఢిల్లీ:**నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై కొనసాగుతున్న ఆందోళనల మధ్య కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని భారతదేశ గతంగా, నిరసన తెలుపుతున్న విద్యార్థులను దేశ భవిష్యత్?గా అభివర్ణించారు. దేశ భవిష్యత్తుతో ఎవరూ పోరాడలేరని అన్నారు. అలాగే వారి మూడు ప్రధాన డిమాండ్లు రాజీలేనివి అని స్పష్టం చేశారు. శనివారం దిల్లీలోని తన నివాసంలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల ప్రతినిధులతో రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ విద్యార్థినితో పాటు పలువురు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల ప్రధాన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ యంత్రాంగం మొత్తం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే విద్యార్థులు ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని, తమ హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. “మొత్తం ప్రభుత్వ వ్యవస్థ మీపై దాడి చేస్తోంది. కానీ ఎంతటి ప్రభుత్వ బలం వచ్చినా మీ సంకల్పాన్ని దెబ్బతీయలేరు. మిమ్మల్ని బెదిరించవచ్చు, అడ్డుకునే ప్రయత్నం చేయవచ్చు. ఇంటర్నెట్‌ను నిలిపివేయవచ్చు. బెదిరింపులకు పాల్పడవచ్చు లేదా ఇతర ఆంక్షలు విధించవచ్చు. అయినా వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు. మీరు దేశ భవిష్యత్. భవిష్యత్తుతో ఎవరూ పోరాడలేరు. నరేంద్ర మోదీ గతం. ఆ గతం ఎప్పుడూ భవిష్యత్తును జయించలేదు” అని వ్యాఖ్యానించారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలన్న విద్యార్థుల డిమాండ్‌పై ఎలాంటి రాజీ ఉండదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. . అవినీతి, అసమర్థ త, బాధ్యతారా హిత్యానికి ఆయ న ప్రతీకగా మారారని ఆరోపించారు. ఆయనను మరో శాఖకు మార్చే ఆలో చన కేంద్ర మంత్రివర్గంలో జరుగు తోం దనే ప్రచారం వినిపిస్తోం దని, అలాంటి చర్య వల్ల ఎలాంటి ప్రయో జనం ఉండదని అన్నారు. విద్యార్థుల డిమాండ్ స్పష్టంగా మంత్రి పదవి నుంచి తొలగించడమేనని, అది చర్చించదగిన అంశం కాదని పేర్కొన్నారు. అవినీతి, అసమర్థత, బాధ్యతారాహిత్యం కారణంగానే ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారని చెప్పారు.విద్యార్థుల నిరసనల సందర్భంగా గాయపడిన యువతను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక యువకుడి కంటికి పెల్లెట్ తగిలి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని, పలువురు విద్యార్థులు లాఠీచార్జీల్లో గాయపడ్డారని ఆరోపించారు. అలాగే తనతో సమావేశమైన ఓ విద్యార్థిని కాలు లిగమెంట్ గాయంతో బాధపడుతోందని చెప్పారు. విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న బలప్రయోగానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నీట్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, దేశ భవిష్యత్తుకు క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులపై జరిగిన చర్యలు దేశ యువత మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొంటూ, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి డిమాండ్లతో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో దేశ రాజధానిలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు కూడా మరింత తీవ్రంగా మారుతున్నాయి.

ఆదివారం,
జూలై 26 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# సంపాదకీయం

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు




విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు–నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది. పరీక్షలో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. అయితే, కేంద్ర మంత్రులే జంతర్ మంతర్ లేదా నిరసన ప్రాంతానికి సమీపంలోని వేదికకు రావాలని కాక్రోచ్ పార్టీ స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటుండగా, రానున్న రోజుల్లో ఈ అంశంపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యమం పక్కదాని పట్టకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అభిజిత్ దీప్కేతో పాటు, ఆయన అనుచరులపై ఉంది.

# నా దీక్షనే అనుమానిస్తారా...?

- కేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా..
- విమర్శలపై సోనమ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన



**న్యూఢిల్లీ,జూలై25:** దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనమ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలాంటి రహస్య ఒప్పందమూ చేసుకోలేదని, నిరసనకారుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారకూడదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు (ఔఇఇ÷ు ÷ఔసనీబిబబి). అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను కేంద్రమంత్రుల సమక్షంలో విరమించిన నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు.

'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చూపిస్తూ.. మీపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్రమంత్రుల సమక్షంలోనే ఎందుకు దీక్ష విరమించారు.. ఏం ఒప్పందం జరిగింది.. అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా.. ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా.. దిల్లీ ఎండలో రోడ్డు పక్కన కూర్చునే బదులు.. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది కచ్చితంగా ముఖ్యమైన విషయం. అయితే నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే నాకు ప్రాధాన్య అంశంగా అనిపించింది. అందుకే కేంద్రంతో చర్చల సమయంలో రాజీనామా గురించి నేను డిమాండ్ చేయలేదు. రాజీనామాను వ్యక్తిగతంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అనుకోవడం లేదు. దీన్ని కేంద్రం పెద్ద విషయంగా భావించడం లేదు. రాజీనామా అంశాన్ని నిరాకరించడం వల్ల అపారనష్టాన్ని చవిచూస్తోంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా విషయంలో ఎటూ తేల్చకుండా కేంద్రం ఎక్కువ కాలం నాన్చలేదు. కొన్నిరోజుల్లో మంత్రి రాజీనామా సమర్పిస్తారని నాకు తెలుసు. అందుకే ఆ విషయంలో నేను మరీ ఎక్కువ ఒత్తిడి చేయలేదు' అని వాంగ్‌చుక్ వివరించారు. దీక్ష కొనసాగిస్తున్న సమయంలో.. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్‌మంతర్ నుంచి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పరిస్థితులపై తాజాగా వాంగ్‌చుక్ స్పందించారు. ఆ ఆసుపత్రి జైలులా అనిపించింది. ఒక ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారు. చుట్టూ ఆంక్షలే. నేను నా గది నుంచి కూడా రాలేకపోయా. ఎవరిని కలవడానికి అనుమతించలేదు. ముగ్గురు బంధువులను మాత్రం నావద్దకు రానిచ్చారు అంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆయన భార్య గీతాంజలి దిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో.. అక్కడి నుంచి మేదాంత ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.

# అనారోగ్యానికి గురయిన అభిజిత్ దీప్కే

- టైఫాయిడ్ వచ్చిందని స్వయంగా వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై25:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో జవాబుదారీ తనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. 'అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని మీ అందరికీ తెలుసు. అందుకే రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలం దరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుం టున్నా. మీ వల్లే ఈ ఉద్యమం ఇంత విజయవం తమైంది. మీ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు మీ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది' అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.




# నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

**మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు**

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య**



**న్యూఢిల్లీ,జూలై25:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

ఆదివారం,
జూలై 26 2026



SPORTS BUSINESS

# జస్ట్ 15 మాత్రమే.. విరాట్ కోహ్లీ అరుదైన రికార్డుపై కన్నేసిన అభిషేక్ శర్మ..





జింబాబ్వేతో ప్రారంభమైన టీ20 సమరంలో భారత డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ వైపు అందరి చూపులు నెలకొన్నాయి. ప్రస్తుతం ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్న ఈ అటాకింగ్ బ్యాటర్, హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో తన బ్యాట్‌కు పనిచెప్పేందుకు సిద్ధమయ్యాడు. ఈ మ్యాచ్‌లో అతడు కేవలం 15 పరుగులు చేస్తే చాలు, టీ20 ఫార్మాట్‌లో ఏకంగా 6,000 పరుగుల అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంటాడు.విరాట్ కోహ్లీ దిగ్గజ క్లబ్‌లోకి ఎంట్రీ..: ఒకవేళ అభిషేక్ శర్మ ఈ 15 పరుగులను రాబడితే, టీ20ల్లో 200 లేదా అంతకంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 6,000 పరుగులు పూర్తి చేసిన నాలుగో భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకు టీమిండియా తరపున కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ మాత్రమే ఈ మైలురాయిని వేగంగా చేరుకున్నారు. విరాట్ కోహ్లీ దిగ్గజ క్లబ్‌లోకి ఎంట్రీ..: ఒకవేళ అభిషేక్ శర్మ ఈ 15 పరుగులను రాబడితే, టీ20ల్లో 200 లేదా అంతకంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 6,000 పరుగులు పూర్తి చేసిన నాలుగో భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకు టీమిండియా తరపున కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ మాత్రమే ఈ మైలురాయిని వేగంగా చేరుకున్నారు.ప్రస్తుతం 204 టీ20 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్, 200 ఇన్నింగ్స్‌లలో 5,984 పరుగులు సాధించి సిద్ధంగా ఉన్నాడు. కాగా, తొలి టీ20లో కేవలం 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో రెండో మ్యాచ్‌లోనైనా ఈ రికార్డ్ సాధిస్తాడేమో చూడాలి.ప్రస్తుతం 204 టీ20 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్, 200 ఇన్నింగ్స్‌లలో 5,984 పరుగులు సాధించి సిద్ధంగా ఉన్నాడు. కాగా, తొలి టీ20లో కేవలం 1 పరుగు ఫాస్టెస్ట్ రికార్డుల జాబితాలో టాప్ బ్యాటర్లు వీరే..: భారత్ తరఫున అత్యంత వేగంగా 6,000 టీ20 పరుగులు చేసిన రికార్డు కేఎల్ రాహుల్ పేరిట ఉంది. అతడు కేవలం 166 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత స్థానాల్లో విరాట్ కోహ్లీ (184 ఇన్నింగ్స్‌లు), శుభ్‌మన్ గిల్ (185 ఇన్నింగ్స్‌లు) ఉన్నారు. అంతర్జాతీయ స్థాయిలో చూస్తే వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ కేవలం 162 ఇన్నింగ్స్‌లలోనే 6,000 పరుగులు సాధించి ప్రపంచ రికార్డుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.ఫాస్టెస్ట్ రికార్డుల జాబితాలో టాప్ బ్యాటర్లు వీరే..: భారత్ తరఫున అత్యంత వేగంగా 6,000 టీ20 పరుగులు చేసిన రికార్డు కేఎల్ రాహుల్ పేరిట ఉంది. అతడు కేవలం 166 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత స్థానాల్లో విరాట్ కోహ్లీ (184 ఇన్నింగ్స్‌లు), శుభ్‌మన్ గిల్ (185 ఇన్నింగ్స్‌లు) ఉన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కేవలం 162 ఇన్నింగ్స్‌లలోనే 6,000 పరుగులు సాధించి ప్రపంచ రికార్డుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.జింబాబ్వేపై తిరుగులేని రికార్డు ఉన్న అభిషేక్..: జింబాబ్వే జట్టుపై అభిషేక్ శర్మకు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పటివరకు ఆ జట్టుతో ఆడిన 7 టీ20 మ్యాచ్‌లలో 180 పరుగులు సాధించిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. హరారే మైదానంలో తన సుపరిచితమైన విరుచుకుపడే వైఖరితో ఆడితే ఈ రికార్డును అందుకోవడం చాలా సులభమేనని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.



# సంచలన బౌలింగ్ వెనుక 'రజనీ సర్' మ్యాజిక్

: భారత యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ మళ్లీ తన గంటకి 150 కిలోమీటర్ల వేగంతో ప్రత్యర్థి బ్యాటర్ల గుండెల్లో గుబులు రేపాడు. సుదీర్ఘకాలం పాటు గాయాల సమస్యతో జట్టుకు దూరమైన మయాంక్ యాదవ్, జింబాబ్వేతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో గ్రాండ్ రీ-ఎంట్రీ ఇచ్చాడు. మ్యాచ్ వేసిన తొలి బంతికే ఓపెనర్ బ్రయాన్ బెన్నెట్‌ను పెవిలియన్‌కు పంపి చరిత్ర సృష్టించాడు.
తొలి ఓవర్‌లోనే 147 కిలోమీటర్ల స్పీడ్‌తో అదరగొట్టాడుగా..!తొలి బంతికే వికెట్.. 149 కిలోమీటర్ల వేగం..!హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోగా, ఇన్నింగ్స్ తొలి ఓవర్ వేసే బాధ్యతను కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మయాంక్ యాదవ్‌కు అప్పగించాడు.మొదటి బంతికి వికెట్: మయాంక్ 149 కిమీల వేగంతో విసిరిన బంతిని డిఫెండ్ చేసుకోబోయిన బెన్నెట్, కీపర్ ఈషాన్ కిషన్ చేతికి క్యాచ్ ఇచ్చాడు. మొదట అంపైర్ నాటౌట్ అని ప్రకటించినా, డీఆర్ఎస్ సమీక్ష ద్వారా అవుట్‌గా తేడంతో జింబాబ్వేకు కోలుకోలేని షాక్ తగిలింది.4 ఓవర్లలో 2/18: తన 4 ఓవర్ల కోటాలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేశాడు.'రజనీ సర్' లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడిని కాదు..!మ్యాచ్ అనంతరం తన ఫిట్‌నెస్ సాధనపై స్పందించిన మయాంక్ యాదవ్, స్ట్రెచ్ ఫ్రాక్చర్ గాయం నుంచి బయటపడటానికి తన ట్రైనర్ 'రజనీ సర్' (రజనీకాంత్ శివజ్ఞానం) ఎంతగానో శ్రమించారని భావోద్వేగానికి గురయ్యాడు."గాయపడిన సమయంలో మైదానంలోకి ఎప్పుడు వస్తానో తెలియని నిరాశలో ఉన్నాను. కానీ ఎన్‌సీఏ (బీజూా) లో రజనీ సర్ నా ఫిట్‌నెస్‌పై ప్రత్యేకం శ్రద్ధ తీసుకున్నారు. నా బౌలింగ్ రన్-అప్, బాడీ మెకానిజంలో మార్పులు చేసి నన్ను మళ్లీ ఈ స్థాయిలో సిద్ధం చేశారు. నా ఈ అద్భుతమైన కమ్‌బ్యాక్ వెనుక ఆయన శ్రమ ఎంతగానో ఉంది" అని మయాంక్ పేర్కొన్నాడు.భారత్ ఘన విజయం.మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19) ధాటికి జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 125/7 పరుగులకే పరిమితమైంది. అనంతరం లక్ష్యాన్ని భారత్ కేవలం 13.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మయాంక్ తిరిగి పాత వేగంతో బౌలింగ్ చేస్తుండటంతో భారత అభిమానులు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# బుడ్డోడి దూకుడు వెనుక సీక్రెట్ ఏంటి?



జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు తొలి టీ20 పోరులోనే తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. వరుసగా మ్యాచ్‌లు జరుగుతున్న ఈ సుదీర్ఘ సిరీస్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది మాత్రం భారత్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ. మైదానంలోకి దిగిన నిమిషం నుంచే జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడిన వైభవ్, సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానాన్ని హోరెత్తించాడు.18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ!హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులను మంత్రముగ్ధులను చేసింది.కేవలం 19 బంతుల్లో 50 పరుగులు: వైభవ్ కేవలం 18 బంతుల్లోనే తన అర్ధసెంచరీ పూర్తి చేసి, మొత్తం 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 50 పరుగులు సాధించాడు.స్ట్రైక్ రేట్ సంచలనం: 263కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు.!తిరగరాసిన రికార్డుల చిట్టా..అతిపిన్న వయస్కుడిగా రికార్డు: అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయస్సులోనే అర్ధసెంచరీ సాధించిన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.వేగవంతమైన ఫిఫ్టీ: టీ20ల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 50 పరుగులు సాధించిన కొద్దిమంది దిగ్గజ ఆటగాళ్ల సరసన ఈ యువ సంచలనం చోటు దక్కించుకున్నాడు.హరారే గ్రౌండ్‌లో రికార్డు నమోదు: హరారే వేదికగా టీ20 ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కొత్త మైలురాయిని చేరుకున్నాడు. భారత్ ఆధిపత్యం, సిరీస్ సమీకరణాలు..
గత కొన్ని టీ20 మ్యాచ్‌ల్లో హెచ్చుతగ్గులు ఎదుర్కొన్న టీమ్ ఇండియా, ఈ సిరీస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగిన భారత యువ జట్టు, వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా సేన భారత బ్యాటర్ల ధాటికి చేతులెత్తేసింది. బ్యాక్-టు-బ్యాక్ మ్యాచ్‌లతో కొనసాగుతున్న ఈ సిరీస్‌లో భారత్ తమ విజయ పరంపరను ఇలాగే కొనసాగించాలని పట్టుదలగా ఉంది.

# బంగారం ఎప్పటికీ తుప్పు ఎందుకు పట్టదు?



మానవ చరిత్రలో బంగారానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ధర ఎంత పెరిగినా షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. మన భారతీయ సాంప్రదాయంలో పసిడికి ప్రత్యేక స్థానముంది. మహిళలకు అత్యంతగా ఇష్టపడేది బంగారం. అయితే బంగారం ఎన్నేళ్లు అయినా చెక్కు చెదరకుండా ఉంటుంది. వేల సంవత్సరాల క్రితం భూమిలో దాచిన బంగారు నాణాలు, ఆభరణాలు ఈరోజు తవ్వి తీసినా నిన్న మొన్న చేసిన వాటిలాగే తళతళలాడుతూ ఉంటాయి. ఇనుము లాంటి లోహాలు కొద్దిరోజులు తేమ తగిలితేనే తుప్పు పట్టి పాడైపోతాయి. కానీ బంగారం మాత్రం వేల ఏళ్లయినా అలాగే ఉంటుంది. అసలు బంగారం ఎందుకు తుప్పు పట్టదు? దాని మెరుపు ఎప్పటికీ ఎందుకు తగ్గదు? దీని వెనుక ఉన్న ఆసక్తికరమైన సైన్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.
1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక "నోబెల్ మెటల్" (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్ఘీ) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు.
1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక "నోబెల్ మెటల్" (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్ఘీ) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (. ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి 'ఐరన్ ఆక్సైడ్' (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (). ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి 'ఐరన్ ఆక్సైడ్' (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 3. ఆమ్లాల ) ను సైతం తట్టుకుంటుంది: సాధారణ ఆమ్లాలు () కూడా బంగారాన్ని ఏమీ చేయలేవు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లేదా నైట్రిక్ యాసిడ్ విడివిడిగా బంగారంతో చర్య జరపలేవు. కేవలం నైట్రిక్ యాసిడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ల మిశ్రమమైన

# బంగారం, వెండి కాదు.. భవిష్యత్తులో దీనిదే హవా.. ఇన్వెస్టర్లకు రాబర్ట్ కియోసాకి బిగ్ అలర్ట్..



ప్రముఖ ఆర్థిక నిపుణుడు, రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి గ్లోబల్ ఇన్వెస్టర్ల దృష్టిని మరో కీలకమైన లోహం వైపు మళ్లించారు. ఇప్పటివరకు బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల గురించి మాట్లాడిన ఆయన.. ఈసారి రాగి భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాగి మార్కెట్ బూమ్ కాబోతుందని, చాకచక్యంగా ఆలోచించే ఇన్వెస్టర్లకు ఇది గోల్డెన్ ఆపర్చునిటీ అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఏడాది కాలంలోనే రాగి ధరలు సుమారు 50 శాతం పెరిగినప్పటికీ, అసలు పెరుగుదల ముమ్మందే ఉందనేది కియోసాకి విశ్లేషణ.దీనికి ప్రధానంగా 3 రంగాలు కారణమవుతున్నాయిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- డేటా సెంటర్లు: ఞ× టెక్నాలజీ వేగంగా విస్తరిస్తుండటంతో భారీ డేటా సెంటర్ల నిర్మాణం పెరుగుతోంది. వీటిలో విద్యుత్ ప్రసారానికి రాగి అత్యంత కీలకం.ఎలక్ట్రిక్ వాహనాలు: సాధారణ పెట్రోల్, డీజిల్ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాలలో 3 నుంచి 4 రెట్లు ఎక్కువ రాగిని ఉపయోగిస్తారు.గ్రీన్ ఎనర్జీ -- పవర్ గ్రిడ్లు: సోలార్, విండ్, గ్లోబల్ పవర్ గ్రిడ్ల ఆధునీకరణకు రాగి వినియోగం విపరీతంగా పెరిగింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2.8 కోట్ల టన్నులుగా ఉన్న రాగి డిమాండ్.. 2040 నాటికి 4.2 కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా.సరఫరా సంక్షోభం -- కాపర్ సిజర్స్ ప్రభావంఒకవైపు డిమాండ్ విపరీతంగా పెరుగుతుంటే, మరోవైపు ప్రపంచ మార్కెట్‌లో రాగి లభ్యత క్రమంగా తగ్గిపోతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద రాగి ఉత్పత్తిదారు అయిన చిలీ దేశంలో గనుల ఉత్పత్తి దాదాపు 9.5శాతం పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా మైనింగ్ గనుల్లో లభించే రాగి ఖనిజ నాణ్యత తగ్గిపోయింది. ఫలితంగా గతంలో లభించినంత రాగిని వెలికితీసేందుకు ఇప్పుడు 20శాతం అదనంగా గనులను తవ్వాల్సి వస్తోంది. డిమాండ్ విపరీతంగా పెరగడం, అదే సమయంలో సరఫరా పడిపోవడాన్ని కియోసాకి కాపర్ సిజర్స్‌గా అభివర్ణించారు. ఈ కత్తెర కత్తిరింపు ధోరణి వల్ల రాగి ధరలు భవిష్యత్తులో మరింత మండే అవకాశం ఉంది.ఇన్వెస్టర్లకు కియోసాకి ఇచ్చిన కీలక సూచనలు..సాంప్రదాయ పొదుపు సరిపోదు: బ్యాంకులు, ఫిక్స్డ్ డిపాజిట్ల వంటి పాతపద్ధతి పొదుపు మార్గాలకే పరిమితమైతే ద్రవ్యోల్బణం, మారుతున్న ఆర్థిక పరిస్థితుల వల్ల నష్టపోతారని ఆయన హెచ్చరించారు.స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ: "ఏ ఒక్క మైనింగ్ కంపెనీ గెలుస్తుందో ఊహించడం కంటే.. మారుతున్న ఈ గ్లోబల్ ట్రెండ్స్ వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనైనా లాభపడే రంగాలు, సంస్థల పై దృష్టి పెట్టడమే ఉత్తమం" అని తన రిచ్ డాడ్

# ఆల్‌టైమ్ రికార్డ్ ధరతో పోలిస్తే వెండి రూ.2 లక్షలు తక్కువ! ఇప్పుడు కొంటే..

భారత బులియన్ మార్కెట్‌లో గత కొద్ది నెలలుగా వెండి ధరలు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు వరుస రికార్డులు సృష్టించిన వెండి ధరలు ఇప్పుడు భారీగా క్షీణించాయి. ఈ ఏడాది జనవరిలో వీజశలో వెండి ఫ్యూచర్స్ కిలోకు సుమారు రూ.4.39 లక్షల నుంచి రూ.4.57 లక్షల వరకు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకగా, ప్రస్తుతం ధరలు రూ.2.38 లక్షల నుంచి రూ.2.41 లక్షల పరిధికి పడిపోయాయి. అంటే గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.2.16 లక్షల వరకు విలువ కోల్పోయింది.కారణాలేంటి?ఈ భారీ పతనానికి అనేక అంతర్జాతీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు ఎక్కువకాలం అధిక స్థాయిలో ఉండే అవకాశం, పెట్టుబడిదారుల భారీ ప్రాఫిట్ బుకింగ్, అంతర్జాతీయ మార్కెట్లలో రిస్క్-ఆఫ్





సెంటిమెంట్ వెండి ధరలను కిందకు లాగాయి. గతంలో వేగంగా పెరిగిన ధరల్లో ఊహాజనిత కొనుగోళ్లు కూడా ఈ పతనానికి కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలిక దృశ్యం మాత్రం పూర్తిగా ప్రతికూలంగా లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండి కేవలం విలువైన లోహమే కాదు, పారిశ్రామిక అవసరాలకు కూడా కీలకమైన ముడిసరుకు. సోలార్ ప్యానెల్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు), బ్యాటరీలు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీలో వెండి వినియోగం ప్రతి ఏడాది పెరుగుతోంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్పత్తి అంత వేగంగా పెరగకపోవడంతో డిమాండ్-సరఫరా అంతరం భవిష్యత్తులో ధరలకు మద్దతు ఇవ్వొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.కియోసాకి ఏం చెబుతున్నారంటే..?
రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, పెట్టుబడి నిపుణుడు రాబర్ట్ కియోసాకి కూడా వెండిపై ఇప్పటికీ ఆశావహంగానే ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంక్షోభం వచ్చే అవకాశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయ కరెన్సీల కంటే బంగారం, వెండి, బిట్‌కాయిన్

ఆదివారం, జూలై 26 2026

మంచితనం జర్నలిస్ట్ దినపత్రిక MANCHITANAM JOURNALIST DAILY TGTEL/25/A4111






## ఓటీటీలోకి నాగదుర్గ కొత్త సినిమా.. మూడు వారాల్లోనే స్ట్రీమింగ్.

నాగదుర్గ.. ప్రస్తుతం సోషల్ మీడియా, యూట్యూబ్ ప్రపంచంలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నటి. తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన గుర్తింపు తెచ్చుకుంది. అచ్చమైన పల్లెటూరి అమ్మాయిల, సాంప్రదాయ దుస్తులలో, చూడచక్కని రూపం, అందమైన డ్యాన్స్ తో యువతరంలో క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఇప్పుడిప్పుడే కథానాయికగా వెండితెరపై మెరిసేందుకు సిద్ధమయ్యింది.తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా యూట్యూబ్, సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది నాగదుర్గ. అందమైన రూపం, ఆకట్టుకునే డ్యాన్స్ పాటలతో తక్కువ సమయంలో పాపులర్ అయ్యింది. ఇప్పటివరకు వందల పాటలలో నటించిన ఆమె.. ఇప్పుడిప్పుడే కథానాయికగా వెండితెరపై మెరిసేందుకు రెడీ అయ్యింది. ఇప్పటికే కవలి వనం అనే చిత్రంలో నటించింది నాగదుర్గ. ఈ మూవీ గతేడాది థియేటర్లలో విడుదలైంది కానీ.. జనాలకు అంతగా తెలియదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో ప్రియదర్శి జోడిగా ఇడుపు కాయితం అనే సినిమాలో నటిస్తుంది. ఇటీవలే రిలీజ్ అయిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. ఈ సినిమా కంటే ముందే తమిళంలో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది నాగదుర్గ. ధనుష్ మేనల్లుడు పవిష్ సరసన నటించి మెప్పించింది. ఇప్పుడు ఈ సినిమా థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయ్యింది.ధనుష్ మేనల్లుడు పవిష్ హీరోగా నటించిన సినిమా లవ్ ఓ లవ్. ఇందులో నాగదుర్గ హీరోయిన్ గా నటించింది జూలై 10న తమిళంతోపాఇక ఇప్పుడు యంగ్ హీరో ప్రియదర్శి జోడిగా ఇడుపు కాయితం అనే సినిమాలో నటిస్తుంది. ఇటీవలే రిలీజ్ అయిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. ఈ సినిమా కంటే ముందే తమిళంలో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది నాగదుర్గ. ధనుష్ మేనల్లుడు పవిష్ సరసన నటించి మెప్పించింది. ఇప్పుడు ఈ సినిమా థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయ్యింది.ధనుష్ మేనల్లుడు పవిష్ హీరోగా నటించిన సినిమా టు తెలుగులోనూ రిలీజ్ చేశారు. ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ కలెక్షన్స్ మాత్రం అంతగా రాలేదు. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఈనెల 31 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రఘు ( పవిష్) , అవంతిక (నాగ దుర్గ) ఇద్దరు లవర్స్. అయితే ప్రేమలో పడిన తర్వాత సినిమాలు, షికార్లు, షాపింగ్ పేరుతో రఘు డబ్బులన్నీ అవంతిక ఖర్చు చేస్తుంది. చివరకు అతడు క్రెడిట్ కార్డ్స్, అప్పులు తీసుకునేలా చేస్తుంది. దీంతో రఘు పోలీస్ స్టేషన్ చేరుకున్న రఘు.. తనకు బ్రేకప్ కావాలని.. అందుకు లెటర్ పై సంతకం చేయాలని .. లేదంటే నాలుగు నెలలు తన స్థానంలో ఉండి తను చేసినవన్నీ చేయాలని అడుగుతాడు. దీంతో అవంతిక రఘును చూసుకుంటానని చెబుతుంది. ఆ తర్వాత ఏమైందనేది సినిమా.

## జిమ్ చేయను.. కానీ రోజూ ఆ ఒక్క పని మాత్రం చేస్తా




తెలుగు చిత్ర పరిశ్రమలో న్యాచురల్ స్టార్ గా పేరు సంపాదించుకున్నారు హీరో నాని. వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్నారు. ప్రస్తుతం ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తున్నారు. కొన్నినెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఇదిలా ఉంటే.. నాని జిమ్ అసలు జిమ్ చేయరు. ఎప్పుడూ తన జిమ్ వీడియోస్, ఫిట్నెస్ వీడియోస్ సైతం షేర్ చేయరు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని తన ఈ లుక్ వెనుక ఉన్న రహస్యాలను, తన వ్యక్తిగత ఫిట్‌నెస్ మంత్రాలను వెల్లడించారు. తాను జిమ్‌కు వెళ్లకపోయినా, ఎప్పుడూ ఫిట్‌గా, ఆరోగ్యంగా ఎలా ఉండగలరో ఆయన వివరించారు. కొత్త సినిమా హాయ్ నాన్నలో యవ్వనంగా కనిపించడం గురించి అడిగినప్పుడు, నాని దీనికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. “కొద్దిగా బరువు తగ్గాను. దసరా తర్వాత గడ్డం తీసి, హెయిర్ స్టైల్ మార్చడం వల్ల లుక్ మారింది. కొంచెం హెయిర్ గ్రూమ్డ్ గా ఉంది. చిన్న స్టబుల్ (గడ్డం) ఉండటం వల్ల కూడా నీట్‌గా కనిపిస్తుంది. అలాగే, నా కాస్ట్యూమ్స్, ముంబైకి చెందిన ఓ ఆపరేటెడ్ కంపెనీ డిజైన్ చేయడం వల్ల ఒక క్లాస్ ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా, సినిమాటోగ్రాఫర్ సాను జాన్ వర్గీస్ ఒక మెజీషియన్ లాంటివారు. ఆయన బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ వల్ల నాకు ఒక మంచి లుక్ వచ్చింది. ఇవన్నీ కలిపి నాకు ఈ యంగ్ లుక్ రావడానికి దోహదపడ్డాయి” అని నాని స్పష్టం చేశారు.శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, తాను జిమ్‌లో అధిక వ్యాయామాలు, స్ట్రెంత్ ట్రైనింగ్ లేదా వెయిట్ లిఫ్టింగ్ చేయనని నాని తెలిపారు. “నేను కేవలం కార్డియో మాత్రమే చేస్తాను. నేను ఎప్పుడూ స్థిరమైన బరువును కలిగి ఉంటాను. దీనికి ప్రధాన కారణం నేను నిరంతరం పని చేయడమే” అని నాని అన్నారు. “పని చేయడమే అత్యంత ముఖ్యమైన విషయం. మనం ఇంట్లోనే కూర్చుంటే సహజంగానే బరువు పెరుగుతాం. పనిలో నిమగ్నమైతే మనం ఫిట్‌గా ఉండగలం” అని ఆయన వివరించారు.ఆహారపు అలవాట్ల విషయానికి వస్తే, నాని చాలా విలక్షణమైన పద్ధతిని అనుసరిస్తారు. “నేను ప్రతిదీ, ఏదైనా తింటాను” అని ఆయన చెప్పారు. ఆహార నిపుణుడిగా తాను చెప్పలేనప్పటికీ, తన పరిశీలన ప్రకారం, బరువు తగ్గడానికి డైట్లు పాటించేవారు, కొన్ని ఆహారాలు మానేసినవారు దీర్ఘకాలంలో తిరిగి బరువు పెరుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. “శరీరాన్ని టార్చర్ చేయకూడదు. మానేసి సలాడ్‌లకు మారితే శరీరం దానికి సిద్ధంగా ఉండదని, ఒత్తిడికి గురవుతుందని నాని హెచ్చరించారు. “ఇది నా అవగాహన” అని చెబుతూ, ఇప్పుడు మళ్లీ అందరూ తమ మూలాలకు తిరిగి వస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు డైట్ల పేరుతో అనేక పద్ధతులు ప్రచారంలో ఉన్నాయని, కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచివి కావని అన్నారు. “మీరు ఏదైనా తినండి, కానీ నియంత్రణ, క్రమశిక్షణ కలిగి ఉండండి. అదే జీవితంలో ముఖ్యమైనది” అని నాని తన ఫిట్‌నెస్ గురించి చెప్పుకొచ్చారు.



## నన్ను పెళ్లి చేసుకోవాలంటే ఒక్క మెసేజ్ చేయండి.

.హీరోయిన్ రేఖ వేదవ్యాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆనందం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. అప్పట్లో తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. అయితే చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, ప్రేమ, వివాహ బంధాలపై ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఇప్పటికీ సింగిల్‌గానే ఉన్నానని, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌లాగే తాను కూడా సింగిల్‌గా మిగిలిపోతానేమోనని రేఖ సరదాగా అన్నారు. తన సింగిల్ స్టేటస్‌ను ఎవరూ నమ్మడం లేదని, ఎందుకంటే ఎవరో ఒకరు ఉంటారులే అని అందరూ అనుకుంటారని చెప్పుకొచ్చారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి ఎలా ఉండాలనే ప్రశ్నకు రేఖ ఆసక్తికర సమాధానమిచ్చారు. పెద్ద ప్లానింగ్ ఏమీ లేదు. వంద పాయింట్ల లిస్టు అనేది యవ్వనంలో ఉండేది. ఇప్పుడు అంతా లేదు, అని ఆమె చెప్పారు. పర్‌ఫెక్ట్ హ్యూమన్ బీయింగ్ ఎవరూ కాదని, తానూ కాదని అన్నారు. కేవలం మంచి మనసున్న వ్యక్తి అయి, తనను ప్రేమించేవాడైతే చాలని రేఖ స్పష్టం చేశారు. భాగస్వామి ఎత్తు, రంగు వంటివి ముఖ్యం కాదని, హృదయం గొప్పదని, అదే శాశ్వతమని అన్నారు.మెసేజ్ చేయవచ్చని రేఖ ఆహ్వానించారు. అయితే, టైం పాస్ కోసం కాకుండా, సీరియస్‌గా పెళ్లి చేసుకోవాలనుకునేవారు మాత్రమే మెసేజ్ చేయాలని ఆమె షరతు విధించారు. లవ్, క్రష్, ఇన్ఫాట్యుయేషన్, ఆబ్సెషన్ మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, క్రష్ అంటే ఒక హీరోపై లేదా కాలేజీలో ఒకరిపై ఇష్టం

## ‘నేను రెడీ’ నుంచి సినిమా అదిరిపోయే రొమాంటిక్ మెలొడీ.



యంగ్ హీరో హవీష్ కథానాయకుడిగా, కమర్షియల్ హిట్ చిత్రాల దర్శకుడు త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫుల్ ఎంటర్‌టైనర్ ‘నేను రెడీ’ ఇప్పటికే టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి బ్యానర్‌పై కోనేరు సత్యనారాయణ, నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్యా థాపర్ కథానాయికగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజికల్ జర్నీకి శ్రీకారం చుడుతూ మేకర్స్ తొలి పాట ‘కొంచెం కొంచెం’ను లాంచ్ చేశారు. మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జే మేయర్ స్వరపరిచిన ‘కొంచెం కొంచెం’ రొమాంటిక్ మెలోడీగా ఆకట్టుకుంటోంది. పాటలోని రొమాంటిక్ మూడ్‌ను అందంగా ప్రజెంట్ చేసిన ట్యూన్‌తో పాటు, మ్యూజిక్ అరేంజ్‌మెంట్ ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమను సరదాగా ప్రజెంట్ చేస్తోంది. సమీరా భరద్వాజ్ తన మెలోడీ వోకల్స్ తో పాటలోని భావాలను మరింత అందంగా పలికించారు.



## అబ్బబ్బా.. క్రేజీ జోడి భయ్యా.. ప్రభాస్ సరసన ఆ స్టార్ హీరోయిన్..?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక యాక్షన్ డ్రామా ‘స్పిరిట్’ (రాజూఅతీత్). కాంబినేషన్ ప్రకటన నుంచే ఈ సినిమాపై సినీ ప్రియుల్లోనూ, అభిమానుల్లోనూ అపారమైన అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఒక పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా ‘యానిమల్’ ఫేమ్ త్రిప్తి దిమ్రి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ – కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన ‘మల్లీశ్వరి’, నందమూరి బాలకృష్ణ సరసన ‘అల్లరి పిడుగు’ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా ‘యానిమల్’ ఫేమ్ త్రిప్తి దిమ్రి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ – కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన ‘మల్లీశ్వరి’, నందమూరి బాలకృష్ణ సరసన ‘అల్లరి పిడుగు’ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కే పరిమితమైన కత్రినా, చాలా కాలం తర్వాత మళ్లీ ఒక భారీ సౌత్ ఇండియన్ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతుండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ, ‘స్పిరిట్’ షూటింగ్ దాదాపు 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. ఇందులో ప్రభాస్ ఐపీఎస్ (ఖాకీ) ఆఫీసర్‌గా, మునుపెన్నడూ చూడని అత్యంత పవర్ ఫుల్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. టి–సిరీస్ , భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా అత్యున్నత

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111